PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 24-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 262 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది.**



జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. జూన్ 20 కల్లా ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. పేజి 2లో ▶

## 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం

- స్వదేశీ 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం
- నిబే లిమిటెడ్ రూపొందించిన లాయిటరింగ్ మ్యూనిషన్
- పోఖ్రాన్, జోషిమఠ్‌లో విజయవంతమైన పరీక్షలు
- 100 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించిన 'వాయుఅస్త్ర-1'
- 10 కిలోల వార్‌హెడ్ మోసుకెళ్లే సామర్థ్యం
- లక్ష్యాన్ని టార్గెట్ చేసి మధ్యలోనే విరమించే టెక్నాలజీ
- ఇన్‌ఫ్రారెడ్ కెమెరాతో రాత్రిపూట కచ్చితమైన దాడులు



స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. తాజాగా ప్రైవేట్ రక్షణసంస్థ అయిన నిబే లిమిటెడ్ తన సొంత ఖర్చుతో వాయుఅస్త్ర (ఝుఎబ౼ూర్‌తీు) లాయిటరింగ్ మ్యూనిషన్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. గత నెల 18, 19 తేదీల్లో రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో, ఆ తర్వాత 26, 27 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ వద్ద ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు ఆ కంపెనీ తెలిపింది. పేజి 2లో ▶



## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 2లో





## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు

## అమరావతిలో అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైంది: మంత్రి అచ్చెన్నాయుడు

- జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందన్న అచ్చెన్నాయుడు
- చంద్రబాబు సమర్థ నాయకత్వంతో అభివృద్ధి వేగం పెరిగిందని వ్యాఖ్య
- గత రెండేళ్లలో ఊహించని స్థాయిలో అభివృద్ధి జరిగిందని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధిపై జగన్ మాట్లాడలేదని విమర్శ
- దేశానికి చంద్రబాబు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారన్న మంత్రి
- అమరావతి అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైందని వ్యాఖ్య
- వచ్చే ఎన్నికల్లో వైకాపాకు 11 సీట్లు కూడా రావని జోస్యం



## పోక్సో కేసు నిందితుడిని 9 రోజులు దాచిపెట్టిందెవరు?: కేటీఆర్



2లో

- పోక్సో కేసులో సీఎం రేవంత్, బండి సంజయ్ కుమ్మక్కయ్యారన్న కేటీఆర్
- బండి భగీరథ్‌ను కాపాడే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్
- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగా జరగట్లేదని విమర్శ
- 35 శాతానికి మించి కొనుగోళ్లు జరగలేదన్న కేటీఆర్
- కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్య



## జగన్ మావిగన్ పేరుతో మభ్యపెడుతున్నారు:

- మావిగన్ పేరుతో జగన్ ప్రజలను మభ్యపెడుతున్నారన్న మంత్రి కొల్లు రవీంద్ర
- గత ఐదేళ్లలో అమరావతిని నాశనం చేశారని విమర్శ
- వైకాపా పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని ఆరోపణ
- చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతోందని వ్యాఖ్య
- అభివృద్ధిని చూసి వైకాపా ఓర్వలేకపోతోందని మండిపాటు

2లో

## పాస్టర్ అభినయ్ వ్యవహారం వెనుక ఎవరున్నారో తేలుస్తాం: అనిత



2లో

- పాస్టర్ అభినయ్ వ్యవహారంపై హోంమంత్రి అనిత ఆగ్రహం
- ఘటనపై విచారణ కొనసాగుతోందని వెల్లడి
- కుట్ర లేకపోతే కడప నుంచి అల్లూరికి ఎందుకువచ్చారని ప్రశ్న
- గిరిజనులను నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని విమర్శ
- అభినయ్ వెనుక ఉన్న వారిని త్వరలో బయటపెడతామన్న అనిత
- కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తామని స్పష్టం
- దాడి, హత్యాయత్నం ప్రచారం కట్టుకథేనని పోలీసుల తేల్చివేత
- కారుపై దాడి సన్నివేశాలు నటింపజేసినట్లు గుర్తింపు

## బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తాం:

- బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీ రద్దు చేస్తామన్న హరీశ్‌రావు
- ఫార్మాసిటీకే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని వ్యాఖ్య
- డీవియేషన్ ఉంటే రైతుల భూములు తిరిగి ఇవ్వాలన్న చట్టం ప్రస్తావన
- ఫార్మాసిటీ కొనసాగిస్తామని రేవంత్ సర్కార్ కోర్టుకు చెప్పిందని ఆరోపణ



## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎదురుదెబ్బ

రాజమహేంద్రవరం: వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు రాజమహేంద్రవరం ప్రత్యేక కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సాక్షులను బెదిరించిన కేసులో బెయిల్ ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలన్న అనంతబాబు పిటిషన్‌ను కొట్టివేసింది. డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్యకేసులో నలుగురు సాక్షులను అనంతబాబు ప్రలోభపెట్టారు. తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపుతానని బెదిరించారు.



# సంపాదకీయం

## మన స్వదేశీయంలో విదేశీయానిదే విజయమా?

సప్తపదులు, సప్తనదులు, సప్తస్వరాలు, సప్తరుషులు.. ఇట్లా ఏడు అంకె చుట్టూ అనేక జీవిత, ఖగోళ, భౌగోళిక అంశాలను ముడిపెట్టటం మనకు కొత్తకాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ మొదలుపెట్టిన యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోటానికి ప్రజలు త్యాగాలూ, పొదుపులూ చేయాలంటూ ప్రధాని మోదీ కూడా సప్తసూత్రాలను ప్రకటించారు. దేన్నైనా సప్తసూత్రాలుగా చెబితే ప్రజలను బాగా ఆకర్షిస్తుందనే మోదీ భావించి ఉండొచ్చు. సప్తానికి మన సంస్కృతి చాలా ప్రాధాన్యతను ఇచ్చింది. అందులో సందేహం ఏమీలేదు. ఇక సంస్కృతిలో బాగా పాతుకుపోయిన భావాలను ఉపయోగించుకుని రాజకీయంగా ప్రజలను సమాయత్తం చేయటం అన్ని దేశాల్లోనూ ఉంది. ఇటీవల కాలంలో ఈ విషయంలో మోదీ ప్రదర్శించే ప్రతిభ అసాధారణమైంది! ఇందులో ఆయన దరిదాపులకు వచ్చే నేతలను ప్రపంచం మొత్తంలోనే వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ఆచారాలు, నమ్మకాలు, ఇష్టాయిష్టాల్లో ఎంతో వైవిధ్యం ఉన్న దేశంలో మంచికైనా చెడుకైనా సంస్కృతిని ఆధారం చేసుకుని జనాన్ని రాజకీయ లక్ష్యాలవైపు ఆకర్షించటం అంత సులువుకాదు. రాజకీయ లక్ష్యాలు సంకుచితమైనవైతే సంస్కృతి కూడా చివరికి అదే దారిలోకి వెళుతుంది. దీనికి ఏ దేశమూ మినహాయింపుకాదు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు 40 రోజులపాటు భీకరంగా దాడులు చేశాయి. వీటిని అసాధారణలో రీతిలో తట్టుకుంటూ ఇరాన్ ప్రతిదాడులనూ చేసింది. గల్ఫ్‌దేశాల్లోని అమెరికా సైనికస్థావరాలు ఆ ప్రతిదాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికాకు ఇంతకు మించిన తలవంపు ఇటీవల కాలంలో మరొకటి లేదు. కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత కూడా హోర్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధం చేయటంతో చమురు, సహజవాయువు, ఎరువుల రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రపంచ సరఫరా వ్యవస్థే గాడితప్పింది. అయినా అయిదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకూ యుద్ధప్రభావం గురించి విపులంగా ప్రధాని మోదీ ఎప్పుడూ మాట్లాడలేదు. అంతకు ముందుకూడా అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని బహిరంగంగా ప్రకటించనూ లేదు. యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిపోతోందనీ దాన్ని దృష్టిలో పెట్టుకునైనా యుద్ధం ఆపాలనీ కోరలేదు. కొండెక్కిన చమురు ధరలతోనూ ఇతరత్రానూ దిగుబడుల భారం పెరిగి విదేశీ మారకద్రవ్య నిల్వలు భారీగా హరించుకుపోయే ప్రమాదం ముంచుకొస్తూ ఉండటంతో త్యాగాలు చేయాలనీ, పొదుపులు పాటించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.

సప్తసూత్రాల్లో స్వదేశీ వస్తువులను కొనాలనే పిలుపు కూడా ప్రధానంగా ఉంది. గ్లోబలైజేషన్ తర్వాత ఈ స్వదేశీ నినాదం ఎంతమేరకు ఆచరణాత్మకమో పరిశీలిస్తే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ఏదీ విదేశీ, ఏదీ స్వదేశీ అన్న గీతలు గీయటం కూడా కష్టమైపోతోంది. మేడిన్ ఇండియా వస్తువుల లోగుట్టుని లోతుగా చూస్తే అందులోని విదేశీయత రట్టు అవుతుంది. నూటికినూరుపాళ్లూ స్వదేశీ కంపెనీ ఉత్పత్తులనే కొనాలనుకుంటే మన ఎంపిక చాలా పరిమితం అయిపోతుంది. విదేశీ మారకద్రవ్యం పొదుపు లక్ష్యంగా ఇక్కడ తయారయ్యే వస్తువులను కొనుగోలు చేయించటమే మోదీ పిలుపు పరమార్థమైతే మనం పెద్దగా ఆలోచించాల్సిన అవసరం ఉండదు. 90శాతం మంది ప్రజలకు ఇక్కడే దొరికే వస్తువులే బోలెడు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో అచ్చంగా ఏవి స్వదేశీ అన్నవే సమస్య! మనం రోజూ వాడే వస్తువులనూ, ఉపకరణాలనూ స్వదేశీ కంపెనీలే తయారుచేయటం లేదు. అవి ఇక్కడ ఉత్పత్తి అవుతున్నా వాటిని స్వదేశీయతకూ, స్వావలంబనకూ ఉదాహరణలుగా చెప్పుకోలేం. అవన్నీ ప్రధానంగా విదేశీ కంపెనీల చేతుల్లో ఉన్నాయి. సర్ఫ్ ఎక్సెల్, లక్స్, లైఫ్‌బాయ్, క్లినిక్ ప్లస్, డవ్, క్లోజప్, బ్రూక్‌బాండ్ రెడ్‌లేబుల్, బ్రూ, హార్లిక్స్, బూస్ట్, లేస్, ట్రోపికానా, జిలెట్, హెడ్ అండ్ షోల్డర్స్, కాల్గేట్, పెప్సొడెంట్, మ్యాగీ, నెస్‌కేఫ్, కిట్‌క్యాట్, సెరెలాక్, కెల్లాగ్ కోర్న్‌ఫ్లేక్స్, కోకకోలా, థమ్సప్, పెప్సీ, కుర్కురే, వ్యాసలీన్, లాక్మే, పాండ్స్, రిన్, పియర్స్ లాంటి ఉత్పత్తులన్నీ విదేశీ బహుళజాతి సంస్థలకు అనుబంధంగా ఉన్న కంపెనీల నుంచే వస్తున్నాయి. మనం వినియోగించే వస్తువులన్నీ లెక్కలోకి తీసుకుంటే ఈ జాబితా ఇంకా పెరుగుతుంది. ఈ కంపెనీల్లో భారతీయుల పెట్టుబడులు లేవా? అంటే ఉన్నాయి. అవన్నీ చాలా వరకూ 45శాతం లోపే ఉంటాయి. కానీ విదేశాల్లోని మూల కంపెనీలకు సంబంధించిన పెట్టుబడులే అధికంగా ఉంటాయి. కీలక నిర్ణయాలన్నిటినీ అవే శాసిస్తాయి. ఐటీసీ, అమూల్, డాబర్, మ్యారికో, బ్రిటానికా, గోద్రేజ్, పార్లే లాంటి భారత కంపెనీల ఉత్పత్తులు కూడా మార్కెట్‌లో రాణిస్తున్నాయి. కానీ వీటి ఉత్పత్తుల వాటా మార్కెట్‌లో 42--48శాతం మధ్యలోనే ఉంటుంది. వీటితో పోల్చితే బహుళజాతి సంస్థల అనుబంధ కంపెనీల ఉత్పత్తుల వాటా ఎక్కువ. అది 52--58శాతం ఉంటుంది. నెలనెలా వాడుకునే ఈ ఉత్పత్తుల్లో భారత యాజమాన్యంలోని కంపెనీల వాటా 45శాతం ఉండటం ఊరటగా అనిపించొచ్చు. కంప్యూటర్లు, వాహనాలు, రిఫ్రిజిరేటర్లు, మొబైల్స్ దగ్గరకు వెళితే స్వదేశీ కంపెనీలు ఎక్కడో ఉంటున్నాయి. ముందుగా మొబైల్ ఫోన్ల సంగతి చూద్దాం. భారతీయుల యాజమాన్యంలో ఉన్న మొబైల్ కంపెనీలు లావా, మైక్రోమాక్స్, కార్బన్ తయారుచేసే మొబైళ్ల మార్కెట్ వాటా 2--3శాతం మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది. మిగతావన్నీ విదేశీ కంపెనీల మొబైళ్లే. యాపిల్ ఫోన్లను ఇక్కడ తయారుచేసే కంపెనీల్లో కూడా ఫాక్స్‌కాన్‌దే (తైవాన్) ఆధిపత్యం. మన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ కూడా 35 శాతం వరకూ యాపిల్ ఫోన్లను తయారుచేస్తోంది. విస్ట్రన్, పెగట్రాన్ లాంటి తైవాన్ కంపెనీలో షేర్లు కొనుగోలుచేసి యాజమాన్యాన్ని పొందటంతో టాటా ఎలక్ట్రానిక్స్ ఆ పనిని సులభంగా చేయగలుగుతోంది.

ఇక రిఫ్రిజిరేటర్ల పరిస్థితి చూసినా మనకు ఈ దృశ్యమే కనపడుతుంది. పది ప్రధాన బ్రాండ్లను తీసుకుంటే అందులో గోద్రేజ్, వీడియోకోన్‌లు మాత్రమే స్వదేశీ యాజమాన్యం కింద ఉన్నాయి. మిగతావన్నీ విదేశీ యాజమాన్యాలకు చెందినవే. వాటి మార్కెట్ వాటా 80--90శాతం మధ్యలో ఉంటుంది. కార్ల వ్యవహారాన్ని చూసినా పరిస్థితిలో మార్పు కొద్దిగానే కనపడుతోంది. భారతీయ కంపెనీల కార్ల మార్కెట్ వాటా ఇప్పటికీ 15--25 శాతం మధ్యలోనే ఉంది. 12 ప్రధాన కార్ల కంపెనీల్లో టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా మాత్రమే భారత యాజమాన్యానికి చెందినవి. విదేశీ కార్ల కంపెనీల మార్కెట్ వాటా 75--85శాతం మధ్యలో ఉంటుంది. కంప్యూటర్ల తయారీలో స్వదేశీ కంపెనీల వాటా 3--10శాతం మధ్యలో ఉంటే విదేశీ కంపెనీలు 90--97శాతం వాటాతో మార్కెట్‌ను శాసిస్తున్నాయి. ఒకప్పుడు హెచ్‌సీఎల్, జెనిత్, విప్రో కంప్యూటర్లు భారతీయ బ్రాండ్లుగా మార్కెట్‌లో బాగానే ఉండేవి. కాలక్రమంలో విదేశీ కంపెనీల ధాటికి తట్టుకోలేకపోయాయి. ఇప్పుడు ఎక్కడ చూసినా హెచ్‌పీ, డెల్, లెనోవో, యాపిల్, ఏసర్, ఏసస్ కంప్యూటర్లే మనకు కనపడతాయి.

ఒకకోణం నుంచి చూస్తే ఔషధాల తయారీలో భారతీయ కంపెనీల ఆధిపత్యం కనపడుతుంది. 65--75శాతం మార్కెట్ వాటాతో అగ్రభాగాన ఉన్నాయి. బహుళజాతి కంపెనీలు మిగతా వాటాను పంచుకుంటున్నాయి. జనరిక్ డ్రగ్స్‌ను, వాక్సిన్లను పెద్దఎత్తున తయారుచేయగలగటంలో భారతీయ కంపెనీలు అసాధారణ సామర్థ్యాన్ని సంపాదించాయి. ఇది దేశ అవసరాలను పెద్దఎత్తున తీర్చటంతో పాటు విదేశాలకూ చౌకగా వాటిని ఎగుమతి చేయటానికి బాగా తోడ్పడింది. అయితే మౌలిక పరిశోధనలతో, కొత్త ఫార్ములాల ఆవిష్కరణలతో, సంపూర్ణ పేటెంట్ హక్కులతో తయారుచేసే మందుల్లో భారతీయ కంపెనీలు బాగా వెనుకబడే ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబిటీస్, రక్తపోటుకు డాక్టర్లు రాసే మందులనూ, వివిధ ఇన్ఫెక్షన్లను తగ్గించటానికి వాడే యాంటీబయాటిక్స్‌నూ పరిశీలిస్తే మనకు పరిస్థితి అర్థమవుతుంది. వీటిల్లో దాదాపుగా అన్నీ వేరే దేశాల్లో అభివృద్ధి అయినవే ఉన్నాయి. అత్యవసరంగా మనం వాడే 100 మందులను తీసుకుంటే అందులో 1--5 వరకూ మాత్రమే మనం సొంత పరిశోధనతో ఇక్కడ అభివృద్ధి చేసుకున్నాం. ఈ పరిణామాల కోణంలో మన ఆర్థిక వ్యవస్థను స్వదేశీ, విదేశీ అని గిరిగీసి చూసుకుంటే పరిస్థితి అంతా ఆశాజనకంగానే కనిపించదు. చాలా కీలకరంగాల్లో మన అడుగులు.. చేరాల్సిన గమ్యంతో పోల్చితే తక్కువే పడ్డాయి.

## పోక్సో కేసు నిందితుడిని 9 రోజులు దాచిపెట్టిందెవరు?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పోక్సో కేసు విషయంలో బండి భగీరథ్‌ను కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమ్మక్కయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) ఆరోపించారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రి అంటున్న రేవంత్.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ఎన్నికలకు సిద్ధమవ్వాలని సవాల్ విసిరారు. తాము కూడా రాజీనామా చేస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ధాన్యం కొనుగోళ్లు, బండి భగరథ్ కేసు సహా వివిధ అంశాలపై కేటీఆర్ మాట్లాడారు.

"రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని రైతులే కాదు.. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ధర్నాలు చేస్తున్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనూ రైతులు నిరసన తెలిపారు. రాష్ట్రంలో 35 శాతానికి మించి ధాన్యం కొనుగోళ్లు జరగలేదు. ఏ విషయంలోనూ ప్రభుత్వానికి ప్రణాళిక లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు దాదాపు 10 మంది ఉన్నారు. 45 డిగ్రీల ఎండలో రైతులు పడిగాపులు కాస్తున్నారు. శనివారం జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశమే ప్రధాన అజెండాగా ఉండాలి. ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలి. పోక్సో కేసులో నిందితుడిని 9 రోజులు దాచిపెట్టిందెవరో చెప్పాలి. సామాన్యుడైతే పోలీసులు ఊరుకుంటారా? నిందితుడిని నిందితుడిగానే చూడాలి" అని కేటీఆర్ అన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తాం:

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "కేంద్ర పర్యావరణశాఖ ఫార్మాసిటీకే అనుమతిచ్చింది. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉంది. ఫార్మాసిటీ కంటిన్యూ చేస్తున్నామని రేవంత్ సర్కార్ కోర్టుకు చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం డ్రామా చేస్తోంది. ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. 75 శాతం ఫార్మాసిటీ.. 25శాతం మిగతావి ఉండాలని చూశాం. ఈ ప్రభుత్వం 75శాతం వ్యాపారం, 25 శాతమే ఫార్మా ఉండేలా చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీని రీస్టోర్ చేస్తాం. ఫార్మాసిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రారంభించాం. ఈ ప్రభుత్వం ఏం చేసినా నడవదు.. కోర్టులో నిలబడదు" అని హరీశ్‌రావు అన్నారు.

## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత,

బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.

ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

**ఏపీలో నాలుగు స్థానాలకు..**

ఏపీ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్‌ల పదవీ కాలం జూన్ 26న ముగియనుంది. దీంతో ఏపీలోని నాలుగు స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి.

## 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి

లాయిటరింగ్ మ్యూనిషన్ అంటే ఆత్మాహుతి డ్రోన్లు అని అర్థం. మానవరహిత వైమానిక ఆయుధాలైన ఇవి ఆకాశంలో తిరుగుతూ ఉంటాయి. ఏదైనా లక్ష్యాన్ని గుర్తించిన వెంటనే దానిపై విరుచుకుపడతాయి. పోఖ్రాన్‌లో జరిగిన తొలి ప్రయోగంలో 'వాయుఅస్త్ర-1' (ఝఎబా౯ర్‌తీఖు-1) దాదాపు 10 కిలోల వార్‌హెడ్‌లను మోసుకెళ్లిందని నిబే లిమిటెడ్ పేర్కొంది. తొలి ప్రయత్నంలోనే 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న తన లక్ష్యాన్ని ఇది ఛేదించిందని వెల్లడించింది. లక్ష్యాన్ని టార్గెట్ చేసి మధ్యలోనే విరమించుకోవడం లేదా తిరిగి మళ్లీ ఎటాక్ చేసే సామర్థ్యం కూడా దీనికి ఉన్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ లాయిటరింగ్ మ్యూనిషన్ టెక్నాలజీ ఆధారంగా దీన్ని తయారుచేసినట్లు పేర్కొంది. రాత్రిపూట నిర్వహించిన ప్రయోగంలో తన ఇన్‌ఫ్రారెడ్ కెమెరాను ఉపయోగించి లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించినట్లు తెలిపింది. ఉత్తరాఖండ్ వద్ద నిర్వహించిన పరీక్షలో 'వాయు అస్త్ర-1' 90 నిమిషాలకు పైగా గాల్లోనే తిరుగుతూ.. 14,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న లక్ష్యాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.

## ఆస్కార్ స్థాయి నటుడు జగన్

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ఎ÷-లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు. జమ్మలమడుగు జోష్ అదిరిపోయిందని.. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరని మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు.

## పాస్టర్ అభినయ్ వ్యవహారం వెనుక ఎవరున్నారో తేలుస్తాం: అనిత

మొదటిపేజీ తరువాయి

విశాఖ: పాస్టర్ అభినయ్ దర్శన్ వ్యవహారంపై ఏపీ హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంలో విచారణ కొనసాగుతోందని చెప్పారు. కుట్ర లేకపోతే అభినయ్ దర్శన్ కడప నుంచి అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని మంత్రి ప్రశ్నించారు. ఆయన గిరిజనులను నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని విమర్శించారు. అభినయ్ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారనేది త్వరలో బయటపడుతుందని చెప్పారు. ఆయన్ను కస్టడీకి తీసుకొని విచారణ చేస్తామని తెలిపారు. కడపకు చెందిన అభినయ్ దర్శన్‌పై అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండల పరిధిలో దాడి, హత్యాయత్నం జరిగాయనే ప్రచారమంతా కట్టుకథేనని ఇటీవల పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. దీని వెనుక కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వమంతా ఆయనదేనని నిగ్గుతేలింది. తన కారుపై దాడి చేసినట్లు, తనను చంపేందుకు ప్రయత్నించినట్లు కొందరు వ్యక్తులతో అభినయ్ దర్శన్ నటింపజేసి, ఆ దృశ్యాల్ని చిత్రీకరించారు. వాటిని ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తిచేసి, తనపై హత్యాయత్నం జరిగిందంటూ అభినయ్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లాలనే కుట్రలో భాగంగా ఈ డ్రామాను రక్తికట్టించారు. పోలీసులు దర్యాప్తు చేయడంతో 24 గంటల్లోనే గుట్టు రట్టైంది.

## అమరావతిలో అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైంది: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: వైకాపా పాలనలో జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం చంద్రబాబుకు సాధ్యం కాదనుకున్నారని, ప్రజల్లో విశ్వాసం పొందలేరని జగన్ భావించారని అన్నారు. ఎవరి ఊహకూ అందని విధంగా చంద్రబాబు సమర్థ నాయకత్వం అందిస్తున్నారని, గత రెండేళ్లుగా ఊహించని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నందునే సంక్షేమం, అభివృద్ధిపై జగన్ మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి చంద్రబాబు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని చెప్పారు.

"అమరావతిలో అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైంది. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావు. తన తాత, తండ్రి, బాబాయి మరణాలకు చంద్రబాబు కారణమని జగన్ అన్నారు. తాను చేసిన వ్యవహారాలన్నీ చంద్రబాబు చేసినట్టు జగన్ చెప్పారు. ఇలాంటి వ్యక్తులు పుడతారని ముందే గ్రహించి 'అపరిచితుడు' చిత్రం తీశారు. రాజారెడ్డిని చంపినట్టు జగన్ చెబుతున్నారు. రాజారెడ్డిని ఎందుకు చంపారు, ఏవిధంగా చంపారో ప్రజలకు బాగా తెలుసు. జగన్ క్రూరత్వం, వైఎస్ఆర్ అరాచకాలు, రాజారెడ్డి దమనకాండ చాలా మందికి తెలియదు. చర్చ చేపట్టడం ద్వారా జగన్ కుటుంబ నేపథ్యం అందరికీ తెలిసింది. రాజారెడ్డిని చంపిన వ్యక్తులను తాను ఏమీ చేయలేదని జగన్ చెప్పారు. మీ తాత హత్యలో ఉన్నవారిని మీ తండ్రి మిగల్చలేదు. ఆస్తులు ధ్వంసం చేశారు.. బుల్డోజర్లతో ఇళ్లన్నీ కూల్చారు. మిగిలింది పార్థసారధిరెడ్డి మాత్రమే.. ఆయన ఊతకర్రతో నడుస్తున్నారు" అని అచ్చెన్నాయుడు తెలిపారు.

## జగన్ మావిగన్ పేరుతో మభ్యపెడుతున్నారు:

మొదటిపేజీ తరువాయి

పత్తికొండ గ్రామీణం: మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో అమరావతిని నాశనం చేయడమే కాకుండా.. ప్రస్తుతం మావిగన్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. శుక్రవారం పత్తికొండ తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్ఠు పట్టించిన వైకాపా.. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. గొడ్డలి పార్టీ నాయకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందన్నారు.

# 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

**- నిందితురాలి అరెస్ట్, జుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**
**- వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్**



మేకార్తి దినపత్రిక మే 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
మంచినీళ్ళ బండ గ్రామంలో కలకలం రేపిన బోయిని రాజ్యలక్ష్మి ఏ రాజవ్వ హత్య ఉదంతం దొంగతనం కాదు, కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న భార్యే చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ (సీపీ) రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**కేసు వివరాలు:**
మంచినీళ్ళ బండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య (52) వ్యవసాయంతో పాటు హమాలీ పని చేస్తుంటాడు. ఇతనికి ఇద్దరు భార్యలు. పెద్ద భార్య రాజ్యలక్ష్మి, చిన్న భార్య బోయిని రాధ. ముగ్గురూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. ఈ నెల 21-05-2026న కనకయ్య హమాలీ పని నిమిత్తం కట్కూర్ గ్రామానికి వెళ్లాడు.రాత్రి సుమారు 09:00 గంటల సమయంలో, గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి పెద్ద భార్య రాజ్యలక్ష్మిపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి, మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెల త్రాడును ఎత్తుకెళ్ళినట్లు కనకయ్యకు సమాచారం అందింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

**తేలిన అసలు నిజం:**
కేసు నమోదు చేసుకున్న అక్కన్నపేట పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగినట్లుగా సృష్టించిన సీన్‌పై అనుమానం రావడంతో విచారించగా, అసలు నిజం బయటపడింది. కుటుంబ గొడవల నేపథ్యంలో కనక్కయ్య పెద్ద భార్య యొక్క పెంతనం ఎక్కువ అయి , ప్రతి దానికి చిన్న భార్య ను అనుమానం వ్యక్తం చేస్తూ తిడుతుండేది. 21/05/2026 రాత్రి ప్రాంతంలో పెద్ద భార్య చిన్న భార్యతో గొడవ పెట్టుకున్నది. రాజ్యలక్ష్మి నిద్రిస్తున్న సమయంలో , రాధతో ఊకె లొల్లిపెట్టుకుందని ఇంట్లో ఉన్న కర్రతో రాజ్యలక్ష్మి తలపైన ,చిన్న భార్య బోయిని రాధనే పెద్ద భార్య రాజ్యలక్ష్మిని తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు తేలింది. తను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి, జిల్లాలో దొంగలు పడుతున్నారనే విషయాన్ని ఆసరాగా తీసుకుని, తానే మెడలోని బంగారాన్ని తీసివేసి ఒక దగ్గర భద్ర పరిచి, కదలికలు లేకుండా పడి ఉన్న రాజ్యలక్ష్మి చూసి చనిపోయింది అనుకొని, ఇంటి ముందుకు వెళ్ళి పెద్ద పెద్దగా కేకలు వేస్తూ... గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసి హత్య చేసినట్లుగా తప్పుడు ప్రచారం సృష్టించింది.పోలీసులు నిందితురాలు బోయిని రాధను అరెస్ట్ చేసి, జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.నకిలీ ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు: సీపీ రష్మీ పెరుమాళ్ హెచ్చరిక ఈ సందర్భంగా సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ మాట్లాడుతూ, కేవలం 24 గంటలో వ్యవధిలోనే ఈ కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితురాలిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసులన్నింటినీ పోలీసులు విజయవంతంగా ఛేదించారని పేర్కొన్నారు."సమాజంలో నేరాలను అడ్డుకోవడానికి, సొంత రక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఫేక్ (నకిలీ) కంప్లైంట్లు ఇస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు." రష్మీ పెరుమాళ్ ఐపీఎస్, సీపీ, సిద్దిపేట.

**ప్రజలకు పోలీస్ కమిషనర్ సూచనలు:**
1. రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్ళకు ఆరుబయట పడుకోవద్దనీ సూచించారు. 2. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళకు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. 3. అన్ని గ్రామాల్లోనూ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. 4. భద్రత కోసం సోలార్ లైట్లు వేయించుకోవాలని, ఇంటికి కాపలాగా కుక్కలను పెంచుకుంటే మంచిదని సూచించారు.

# వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య పురస్కారం

**బుర్ర మధు ప్రియ ను అవార్డు మెడల్, షీల్డ్‌తో ఘనంగా సత్కరించారు**




మేకార్తి దినపత్రిక (మే 23) గన్నేరువరం మండల ప్రతినిధి
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించినటువంటి వెంకట్ ఫౌండేషన్ విద్య పురస్కారం అవార్డులు ప్రధానం చేశారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తిమ్మాపూర్ మండల్ టాపర్ గా 567,మార్కులు సాధించి న మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి బుర్ర మధు ప్రియను గంప వజ్రమ్మ విద్య పురస్కారంతో రఘునాథం ఎక్సెన్సీ అవార్డు మెడల్, షీల్డ్, నగదుతో, ఘనంగా సత్కరించారు. స్కూల్ హెచ్ఎం ఉమారాణిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్కూల్ హెచ్ఎం ఉమారాణి మాట్లాడుతూ మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి మండల్ టాపర్ గా నిలిచినందుకు మధుప్రియను అభినందించారు.

# కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులపై టెలీ కాన్ఫరెన్స్



**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక.మే -23 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర రవాణా, ఆర్ అ బి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శనివారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, పూర్తయిన భూ సేకరణకు సంబంధించిన అంశాలు, క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను ఆయన జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రాజేందర్ రెడ్డి, కె.ఎస్.బి. కుమారి, రైల్వే అధికారి మూర్తి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

**- జిల్లా కలెక్టర్, ఎన్పీడీసీఎల్ డీఈలకు సర్పంచ్ మల్లుగారి పద్మ వినతిపత్రం**

మేకార్తి దినపత్రిక మే 23 గంభీరావుపేట మండల రిపోర్టర్
గంభీరావుపేట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్.మల్లుగారిపద్మ-నర్సాగౌడ్ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ గారికి, విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ (టీజీఎన్పీడీసీఎల్) డీఈ అంజయ్య గారికి వినతిపత్రం సమర్పించారు.గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో అత్యవసరంగా అవసరమైన విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిపై ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, తక్కువ వోల్టేజ్ సమస్య పరిష్కారం, రహదారుల పక్కన ప్రమాదకరంగా ఉన్న తక్కువ ఎత్తు విద్యుత్ లైన్ల సవరణతో పాటు కొత్త కనెక్షన్ల మంజూరుకు విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రతిపాదించిన పనుల్లో గంభీరావుపేట వాగు నుండి శ్మశాన వాటిక వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు, కాకులగుట్ట, మదేలయ్య గుడి, గంగమ్మ గుడి, ప్రభుత్వ ఆసుపత్రి రహదారి నుండి శ్మశాన వాటిక వరకు విద్యుత్ సౌకర్యాల కల్పన, కాకులగుట్ట నుండి మహంకాళి అమ్మవారి గుడి వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి. అలాగే దుబ్బాక పోచమ్మ దేవాలయం వెనుకభాగం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు, సుభాష్ నగర్, న్యూ కాలనీలలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. దోసెల గూడెం కాలనీ నుండి తాళ్ల ఎల్లమ్మ దేవాలయం వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కూడా వినతిలో పేర్కొన్నారు.ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న తక్కువ వోల్టేజ్ సమస్యలు, లూజ్



కనెక్షన్లు, రహదారుల పక్కన తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్ల వల్ల ప్రమాదాల ముప్పు ఉన్నందున వాటి ఎత్తు పెంచి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ పద్మ అధికారులను కోరారు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి గ్రామ ప్రజలకు సురక్షితమైన, మెరుగైన విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:

మేకార్తి దినపత్రిక మే 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
తమ పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మున్నూరుకపు సంఘం ఆవరణలో మొక్క నాటిన సారబుడ్ల కృష్ణ కిషోర్ రెడ్డి



హారిక రెడ్డి దంపతులు.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో మున్నూరుకపు సంఘం ఆవరణలో తమ పెళ్లిరోజు పురస్కరించుకొని మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మనందరం కలిసి కట్టుగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి తమ వంతుగా మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి ఉష్ణోగ్రతను తగ్గించాలని కోరారు పర్యావరణ పరిరక్షణ కోసం మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సంతోష్ కుమార్ ని ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారి కుటుంబ సభ్యులు సారబుడ్ల లక్ష్మీకాంత రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చింతం రమేష్ మున్నూరుకపు సంఘం అధ్యక్షుడు సింగిరి రమేష్ వర్డ్ మెంబర్ బుర్ర రాజు లక్ష్మారెడ్డి వీరారెడ్డి చేపూరి మహిపాల్ బుర్ర సోము బొడ్డు రమేష్ కట్ల లింగయ్య తుంటి మధుకర్ బుర్ర కనకయ్య మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలో ఎమ్మెల్యే పల్లా విస్తృత పర్యటన.

**- అభివృద్ధి పనుల పరిశీలన..అధికారులకు ఆదేశాలు.**
**- రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.**
**- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.**



మేకార్తి దినపత్రిక మే 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
జనగామ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని స్మశాన వాటికల అభివృద్ధి, రైల్వే స్టేషన్ పరిసరాల్లో జరుగుతున్న పనులను పరిశీలిస్తూ సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే పల్లా ముందుగా నెహ్రూ పార్క్ సమీపంలోని స్మశాన వాటికను సందర్శించారు. అక్కడ జరుగుతున్న సుందరీకరణ పనుల పురోగతిపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలు సుకుని, పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే 29వ వార్డులోని స్మశాన వాటిక సమస్యపై ఎమ్మెల్యే స్పందించారు. అక్కడ స్థల లభ్యతను బట్టి ప్రజలకు ఉపయోగపడేలా పార్కు లేదా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు.అనంతరం జనగామ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జనగామ స్టేషన్‌లో కొన్ని ముఖ్యమైన రైళ్లు ఆగకపోవడం, రైళ్లు సమ యానికి రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు ఎమ్మెల్యే కి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. రైళ్ల స్టాపేజీలు, సమయ పాలనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి రైల్వే జనరల్ మేనేజర్‌కు ప్రత్యేక వినతిపత్రం అందజేస్తానని తెలిపారు.జనగామలో మరిన్ని రైళ్ల స్టాపేజీల కోసం గట్టిగా కృషి చేస్తానని, ప్రయా ణికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గ హామీ ఇచ్చారు.

# దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానీయుడు భాగ్యరెడ్డి వర్మ

మేకార్తి దినపత్రిక



సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రోజు భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అనగారిన వర్గాల శ్రేయస్సుకోసం భాగ్య రెడ్డి వర్మ కృషి చేశారన్నారు. బాల్య వివాహాలు,అంటరానితనం, దేవదాసి,జోగిని వ్యవస్థలను రూపు మాపేందుకు పోరాటం చేశారని కొనియాడారు. దళిత ఉద్యమ పితా మహుడిగా, సంఘ సంస్కర్తగా భాగ్యరెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని, మహానీయుల చరిత్ర, త్యాగాలను బావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహానీయులు ఆచరించిన మార్గాలను బావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలన్నారు.

# ఐకెపి సెంటర్లలో నెలకొన్న రైతు సమస్యలను పరిష్కరించాలి

**- దామెర తాసిల్దార్ కి వినతి పత్రం**

మేకార్తి దినపత్రిక

శుక్రవారం దామెర మండల తహసిల్దార్ కి ఐకెపి సెంటర్లలో నెలకొన్న రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో పేరుకుపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న అవ్యవస్థ, గన్నీ బ్యాగుల కొరత, తూకం సమస్యలు, రైతులకు సకాలంలో చెల్లింపులు జరగకపోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడల మధుకర్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జ్లు గోగుల సమ్మిరెడ్డి, గండు పరశురాం, బూత్ అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్, నూకల రవీందర్, నాయకులు కన్నె కొమురయ్య, మాదం గట్టయ్య, గడ్డం కార్తీక్, గడ్డం వేణు తదితరులు పాల్గొన్నారు.

# 40 వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మే 23.



ఈరోజు అచీవర్స్ స్కూల్ దగ్గర డ్రైనేజ్ మరియు కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు 40 డివిజన్ కార్పొరేటర్ నలువాల పుష్ప లత-రవీందర్.

# వడదెబ్బతో కూలి మృతి

మేకార్తి దినపత్రిక మే 23 గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం గ్రామంలోని మునిగంటి రాయమల్లు వడదెబ్బతో గురువారం రోజున సాయంత్రం మృతి చెందాడు. ఎండల తీవ్రంగా ఉండడంతో వడదెబ్బ తగిలి ఆయన ఒక్కసారిగా అస్వస్థకు గురై సొమసిలి పడిపోయారు. అనంతరం కుమారుడు మునిగంటి సంపత్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలతో వడదెబ్బ గురై తన తండ్రి మృతి చెందాడని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

# కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన సర్పంచ్

చంసుర్థి, మే 23, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

ప్రాథమిక సనుగుల పాఠశాలలో సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహకారంతో ఈ రోజు సనుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా బాలికలు మరియు మహిళలకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె. కవిత, గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ , ఉప సర్పంచ్ శెనిగరపు



స్వామి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, శిక్షణ అందించే ట్యూటర్ మ్యాకల సుమలత మరియు గ్రామస్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు బాలికలు మరియు మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుతం ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 20 మంది మహిళలు మరియు బాలికలు పాల్గొనే అవకాశం కల్పించబడింది. పాల్గొనే వారికి సంబంధించిన ఆధార్ వివరాలు మరియు ఫోటోలు సేకరించబడినవి. అలాగే శిక్షణ అందించే ట్యూటర్కు సంబంధించిన అర్హత పత్రాలను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు మరియు బాలికలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పొందగలరని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నార్కోటిక్ డాగ్స్‌తో తాడురు గ్రామంలో ముమ్మర తనిఖీలు: చేర్యాల ఎస్ఐ అపూర్వారెడ్డి

మేకార్తి దినపత్రిక మే 23 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడురు గ్రామంలో నార్కోటిక్ డాగ్స్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని కిరాణా షాపులు, టీ కొట్టులు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో ఈ సోదాలు జరిగాయి. ఈ సందర్భంగా చేర్యాల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) అపూర్వారెడ్డి మాట్లాడుతూ... యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తుపదార్థాల సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్, లేదా మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లను ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసినా, లేదా షాపుల్లో విక్రయించినా చట్టప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలనీ కోరారు. మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలను విక్రయించినా, కలిగి ఉన్నా



వెంటనే డయల్ 100 లేదా 1908 నంబర్లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ అపూర్వారెడ్డి తెలియజేశారు.

# మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకోవాలి

**ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కూన యాదగిరి**

మేకార్తి దినపత్రిక (మే 23) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండల కేంద్రంలో శనివారం రోజున ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కూన యాదగిరి మాట్లాడుతూ త్వరలో జరగబోయే కేంద్ర మంత్రి వర్గ విస్తీర్ణలో తెలంగాణ రాష్ట్రం నుంచి బడుగు బలహీన వర్గాలకు చెందిన ఈటల రాజేందర్ ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈటెల రాజేందర్ గారు ఎంతో కృషి చేశారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసే రాజేంద్ర గారికి కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# విద్యుత్ వైర్లు తగిలి అగ్ని ప్రమాదం.. 200 ఎకరాల వరిగడ్డి దగ్ధం..

మేకార్తి దినపత్రిక( మే 23) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగలడంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 200 ఎకరాల మేర వరిగడ్డి పూర్తి గా దగ్ధమైనట్లు రైతులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గ్రామానికి చెందిన బద్దం రాజేందర్ రెడ్డికి చెందిన సుమారు 300 వరిగడ్డి కట్టలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే ఆయనకు చెందిన సుమారు 50 మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. రూ.2 లక్షల విలువ గల హస్తి పైపులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. అదేవిధంగా బద్దం శ్రీనివాస్ రెడ్డికి చెందిన రూ.1 లక్షల విలువ గల వ్యవసాయ పైపులు కూడా మంటల్లో దగ్ధమయ్యాయి. మిగతా రైతులకు జరిగిన నష్టం పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అధికారులు స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మే 23సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గం ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దుల్మిట్ట మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన దూలం మల్లేష్ గౌడ్ కి ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరిన వెంటనే స్పందించి రూ.30,000 (ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అలాగే అవసరంలో ఉన్న ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# 1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- గండ్ర ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక మే 23 గంభీరావుపేట మండల రిపోర్టర్



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం. జెడ్ పి హెచ్ ఎస్ లింగన్నపేట. లో 1983-84 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అందరు శనివారం రోజున హైదరాబాద్ లో అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. గండ్ర ప్రవీణ్ రావు కోరుట్లపేట గారి ఆధ్వర్యంలో దాదాపు 43 సంవత్సరాల తర్వాత బాల్య స్నేహితులు అందరు తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో సంతోషం గా గడిపారు. వీరందరు మొదటిసారితేది15.డిసెంబర్.నాడు.అపూర్వసమ్మేళనంలింగన్నపేటలోజరుపుకున్నారు. వీరుమళ్ళీఈసమావేశం.జరుపుకోవడంగమనించదగిన విషయం అని. ఈ సమావేశంలో ప్రవీణ్ రావు, బూస లక్ష్మణ్, లక్ష్మి ,పద్మ, ఎస్.శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రావు, ముక్తార్ లు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న మడే పూర్ణిమ

- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ



మేకార్తి దినపత్రిక

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సరస్వతి పుష్కరాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో నెలకొన్న త్రివేణి సంగమం గోదావరి ప్రాణహిత సరస్వతి నదుల యొక్క సంఘంలో కాలేశ్వరం పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నదని ఇలాంటి పుణ్యక్షేత్రంలో సరస్వతి దేవి మాతగా సరస్వతీ నది యొక్క పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 30 లక్షల మంది భక్తుల కోసం ఏర్పాట్లను ఘనంగా చేసింది ఈ పుష్కరాలను దర్శించుకోవడానికి ప్రజలందరూ కూడా రావడానికి అనుకూలంగా ప్రయాణ మార్గాలను మరియు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహిళలందరికీ ఏర్పాటుచేసిన ఉచిత ప్రయాణం ద్వారా ఎంతో మంది భక్తులు ఈ పుష్కరాల్లో పాల్గొనడం చాలా పవిత్రంగా ఉందని భక్తులంతా భక్తి పారవశ్యంతో సరస్వతీ మాత ఒడిలో నిమగ్నమై పుష్కరాలను ఆచరిస్తున్నారని భక్తులందరూ చాలా ఆనందంగా సంతోషంగా పిల్లాపాపలతో సరస్వతీమాతను కొలుస్తున్నారని ఈ పుష్కరాలకు హాజరవడం చాలా సంతృప్తిని కలిగిస్తున్నదని భారత దేశంలోనే సరస్వతి పుష్కరాలు జరిగే ప్రాంతం మన కాలేశ్వరం కావడం చాలా గర్వకారణమని సరస్వతీమాతకు మన తెలంగాణలోనే బాసరలో ప్రత్యేకమైన మందిరం ఉన్నదని మరియు కాళేశ్వరంలో త్రివేణి సంఘంలో సరస్వతి నది ఉండడం మన తెలంగాణకు గర్వకారణం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పుష్కరాలను నిర్వహించడం తెలంగాణ ప్రజలందరికీ చాలా గర్వంగా ఉందని ఈ సందర్భంగా వారికి మరియు మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వచ్చిన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలియజేశారు.

# 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై జూమ్ సమీక్ష సమావేశం



మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం : జిల్లా కార్యాలయం ముందు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ వారు నిర్వహిస్తున్న 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై జూమ్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చి 24 నుండి జూలై 5 వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లాలో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 92 హై రిస్క్ గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటివరకు అందులో 45 గ్రామాలలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక క్యాంపులకు 7,074 మంది హాజరయ్యారు. మొత్తం 4,698 మందికి స్క్రీనింగ్‌తో పాటు ఛాతీ ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. అందులో 89 మందిని టిబి వ్యాధిగ్రస్తులుగా గుర్తించి వారికి చికిత్స ప్రారంభించడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మినిస్ట్రీ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఢిల్లీకి చెందిన అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా విస్తృతంగా సర్వేలు నిర్వహించి టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. అలాగే క్షయవ్యాధిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని, ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను పెంచాలని అధికారులకు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, క్వాలిటీ మేనేజర్ శృతి డిపి యు సలిత తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు

- వి.కే.సి.ఎం మైన్ , ఏరియా స్టోర్స్ , వి.టి.సి, సివిల్ రుద్రంపూర్ డిస్పెన్సరీ విభాగాలలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు





మేకార్తి దినపత్రిక

సింగరేణి :శుక్రవారం న కొత్తగూడెం ఏరియా లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా ఉదయం 7 గంటలకు వికెసిఎం ఓ ఏరియా స్టోర్స్ నందు మధ్యాహ్నం 3గంటలకు సివిల్, ఎస్డపిసి, డిస్పెన్సరీ ఎంవిటిసి డిపావర్ట్మెంట్ లకు ఎంబిటిసి నందు మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గతంలో సాధించిన ఘన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, నాణ్యమైన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సూచించారు. సమావేశాలలో ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం, ఆర్థిక వ్యవహారాలు, లాభనష్టాలు, నాణ్యత, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలు,గనుల పరిస్థితులు పోటీ పరిస్థితులపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి ప్రక్రియలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమయపాలన, రక్షణ నియమాల పాటింపు సమర్థవంతమైన పనితీరుతో అధిక ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి రెగ్యులర్‌గా విధులకు హాజరవుతూ ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్‌కు బలమని వివరించారు. ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు,ఏజిఎంఎం (ఫైనాన్స్) బీబత్స డి.జి.ఎం. (ఐఈడి) యోహన్ .ఎస్.ఈ) నాగబుషణం, డిజిఎం (ఏరియా స్టోర్స్) లక్ష్మణమూర్తి , వికెసిఎం మేనేజర్ మురళి, ప్రాజెక్టు ఇంజనీర్ హరిప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎల్ .తిరుపతి ,వీ.టి.సి మేనేజర్ లక్ష్మణ్ ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐఈడి) వి.మణి (ఏఐటిషయూసి) పిట్ సెక్రెటరీ ఎం.ఆర్.కే ప్రసాద్ , (ఐ.ఎన్.టి.యూ.సి) పిట్ సెక్రెటరి గోపు కుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కుపాదం మోపుతున్న,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ లు





మేకార్తి దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని వేరువేరు ప్రాంతాలలో పోలీసు వారు నిర్వహించిన వాహన తనిఖీలలో 385 కేజీల గంజాయి పట్టుకోవడం జరిగింది దీని విలువ సుమారుగా రెండు కోట్లు అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద అశ్వరావుపేట పోలీసులు మరియు ఫోర్సు వారు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా బోర్డర్ నుండి రాజస్థాన్ వెళుతున్న నలుగురు సభ్యులు అంతరాష్ట్ర ముఠా వారి వద్ద నుండి 300 కేజీ గంజాయిని పట్టుకోవడం జరిగింది వాహన తనిఖీలలో ఒక కారు మరియు ఒక లారీ ను సీజ్ చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రహదారిపై లక్ష్మీదేవి పల్లి పోలీస్ మరియు ట్రాన్స్పోర్ట్ వారు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనికెళ్లలో ఒరిస్సా నుండి బెంగళూరు వెళ్తున్న కారులో 85 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఇట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది ఈ వాహన తనిఖీలలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు 2024 నుండి ఇప్పటివరకు 212 కేసులు నమోదు కాగా 15398 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని 677 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది ఇట్టి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 77 కోట్లు ఇప్పటివరకు ముగ్గురు మీద పీడియాకు నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది. జిల్లాలో గంజాయి చేయిస్తున్న పదిమందిని గుర్తించి వారిని డి అడిక్షన్ సెంటర్కు తరలించడం జరిగింది ఎవరైనా నిషేధిత గంజాయి రమణ చేస్తున్నట్లుగానే జీవిస్తున్నట్లు గాని వారి సంబంధించిన వివరాలు తెలిసినట్లయితే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఇట్టి గంజాయి పట్టుకోవడంలో కృషి చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు అశ్వరావుపేట పోలీసులకు లక్ష్మీదేవి పోలీసులకు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# రేషన్ బియ్యం నుంచి ఉచిత బస్సు వరకు.. ప్రజల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్

- ప్రజా పాలనతో దూసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సంక్షేమంతోనే కాంగ్రెస్‌కు మళ్లీ అధికారం
- సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్






మేకార్తి దినపత్రిక

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని జనరంజక పాలన కొనసాగిస్తోందని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని వర్గాలకు మేలు చేస్తున్నాయని వారు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం నింపిందన్నారు. ఎన్నికల హామీల్లో లేకపోయినా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలను రూ.16 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచడం కార్మికులకు ఊరటనిచ్చిందన్నారు. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి వివేక్ వెంకటస్వామి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యసాయం వంటి పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. మాట ఇస్తే అమలు చేసే పార్టీగా కాంగ్రెస్ ప్రజల ఆదరణ పొందుతోందని, రాష్ట్రంలో జరిగే ఎన్నికలన్నింటిలో కాంగ్రెస్ విజయమే సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# బూర్గంపాడులో బెల్టు షాపుల సామ్రాజ్యం: నిమ్మకు నీరెత్తిన ఎక్సైజ్ శాఖ!

మేకార్తి దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఇప్పుడు ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, వైన్ షాపుల యజమానులు ఏర్పాటు చేసిన 'సిండికేట్' దందా సామాన్యుడి ప్రాణాలను హరిస్తోంది. అనుమతి లేని బెల్టు షాపుల పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి, గ్రామాలను మద్యం మత్తులో ముంచెత్తుతున్నాయి. వ్యవస్థీకృత అక్రమ దందా బూర్గంపాడు మండలంలోని వైన్ షాపుల యజమానులు ఒక కూటమిగా ఏర్పడి, మండలంలోని ప్రతి మూలన, ప్రతి గల్లీలో బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం వెనుక పెద్ద ఎత్తున మనీ పవర్ ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన: నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా మద్యం అమ్మకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. గ్రామాల్లో విచ్చలవిడితనం:చిన్న చిన్న కిరాణా దుకాణాలు, పాన్ షాపుల ముసుగులో బెల్టు షాపులు నడుపుతూ, యువతను వ్యసనాలకు బానిసలను చేస్తున్నారు.అధికారుల మౌనం.. ప్రజా ఫిర్యాదులకు ఫలితం శూన్యంఈ అక్రమ దందాపై స్థానికులు, ప్రజా సంఘాలు



పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడం లేదు.నిమ్మకు నీరెత్తిన ఎక్సైజ్ శాఖ: క్షేత్రస్థాయిలో దాడులు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు, చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**ఆగని దందా:**

ఫిర్యాదులు చేసినా, ఉన్నతాధికారులు స్పందించినా, క్షేత్రస్థాయి సిబ్బంది ఉదాసీనత వల్ల అక్రమ వ్యాపారుల గుండెల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు.దీనివల్ల జరుగుతున్న నష్టం ఏమిటి? ఆర్థిక చితి:రోజువారీ కూలీలు తమ కష్టార్జితాన్ని మద్యం కోసం ఖర్చు చేస్తూ, కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు.

**శాంతి భద్రతలు:**

మద్యం మత్తులో దాడులు, గొడవలు, ప్రమాదాలు పెరిగిపోతున్నాయి.యువత భవిష్యత్తు విద్యార్థులు, యువకులు మద్యం అలవాటుకు లోనై, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు ప్రభుత్వం మద్యం అమ్మకాలపై కఠినమైన నిబంధనలు పెట్టినప్పటికీ, బూర్గంపాడులో మాత్రం ఆ నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. అధికారుల ఏకపక్ష వైఖరి, క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలు ఈ అక్రమ వ్యాపారానికి ఊతమిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు రంగంలోకి దిగి, బూర్గంపాడు మండలంలోని బెల్టు షాపులను ఏరివేసి, చట్టాన్ని అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ దందాను అడ్డుకోకపోతే, రాబోయే కాలంలో మరిన్ని అనర్థాలు జరిగే ప్రమాదం ఉంది

3

# హుగ్గెల్లిలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రూ. 12 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించామని తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సర్వాంగీణ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని సర్పంచ్ కొనియాడారు.రవాణా ఇబ్బందులకు చెక్: ఎస్సీ కాలనీ ప్రజల సుదీర్ఘకాల రవాణా ఇబ్బందులను తొలగించి, మెరుగైన రాకపోకలు సాగించేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.హుగ్గెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

**- హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా ) చైర్మన్ ఇనగాల వెంకట్రావు రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై అవాక్కులు, నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు.అడ్డిమారి దెబ్బలో గెలిచిన నాయకుడు నాయిని కాదని, ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యేని ఉద్దేశపూర్వకంగా లాగడం రాజకీయ కుట్రలో భాగమని విమర్శించారు. విగ్రహాల పేరుతో



రాజకీయ పబ్బం గడపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించిన ఆయన, కేటీఆర్ సర్వేల్లో గ్రాఫ్ పడిపోవడంతో కొత్త డ్రామాలకు శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు.శాయంపేట హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సొంత ఖర్చులతో నిధులు అందించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నాయినికి ఉన్న భక్తి, నిబద్ధత ఎంత ఉందో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. మొత్తం ఆలయ వ్యవహారంలో నిజమైన హనుమాన్ భక్తుడు ఒక్కరే ఉన్నారని, మిగతా హడావుడి అంతా బీఆర్ఎస్ నేతల రాజకీయ ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు.రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి, వాటికి సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు చెత్త రాజకీయ సందేశాలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు.

# హనుమకొండ జిల్లాలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశం

మేకార్తి దినపత్రిక



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్య పాలనలో అర్హులందరికీ న్యాయం హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశంలో వరంగల్ కుడా ఛైర్మన్, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు హనుమకొండ కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయ్ తో కలిసి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు,హాసన్ పర్తి మండలాలకు చెందిన 107 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. దివ్యాంగులకు ఎలెక్ట్రిక్ ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆడపిల్లల రక్షణ మన బాధ్యత అని సమావేశంలో "బేటీ బచావో - బేటీ పడావో" పోస్టర్ ను ఆవిష్కరిస్తూ, బాలికల విద్య, రక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ ప్రగతి స్టాల్స్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ లతో కలిసి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు.

# ఒకే హాస్పిటల్‌లో 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్‌అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్‌అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్‌ప్లాంట్లు, రీ-ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం.నిమ్స్ వైద్య బృందానికి మంత్రి అభినందనలు నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు



తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే, సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తాయన్నారు.

# దోమకొండ ప్రభుత్వ ఆస్పత్రి అభివృధి తో మాకేంటి.. అంత మా ఇష్టం...

**- ఎవరైతే మా కేంటీ... మేము ఫోన్ చూస్తాం**
**- ఫోన్ చూస్తూ కూర్చున్నా సిబ్బంది**
**- ఎమ్మెల్యే సమీక్షలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది**

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దోమకొండ మండల కేంద్రంలోని గురువారం ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశానికి హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆసుపత్రి సేవలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కొందరు హాస్పత్రి సిబ్బంది సమావేశంలో నిర్లక్ష్యంగా ఎవరైతే మాకేంటి మేము ఫోన్ చూస్తాం సరదాగా ముచ్చట్లు పెడతాం దవాఖాన అభివృద్ధి ప్రజల సమస్యలను మాకెందుకు అనే విధంగా హాస్పత్రి సిబ్బంది వ్యవహార శైలి ఉంది.సమావేశంలో వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com